





# సమయస్ఫూర్తి

రచన: పి.వి.సుబ్బారాయుడు

దస్తూరీ : ఎ.ఆర్.సుధాకర్

పినాక అరణ్యంలో భక్షిణి అనే రాక్షసి ఉండేది. సంధ్యా చీకట్లు అలుముకున్నాయంటే అది దారిన పోయేవాళ్ళని ఏడిపిస్తూ నానా రకాల బాధలు పెట్టి భక్షించేది. దాని బాధ పడలేక పట్నం నుండి ఊరికి దగ్గర దారైన అడవి గుండా కాక చుట్టూ తిరిగి వెళ్ళేవారు.

ఒక రోజు సాయంకాలం తాతయ్య పట్నంలో పని పూర్తి చేసుకుని తన మనవడైన పదిహేనేళ్ళ వెంకటేష్ తో కి అడవి గుండా ఊళ్ళోకెళ్తున్నాడు. అయితే తొందరగా వెళ్ళిపోవచ్చు అనుకున్న వాళ్ళ అంచనా తారుమారై అనుకోకుండా ఆలస్యం అయింది. తాతయ్యకి ఆ రాక్షసి సంగతి తెలుసు. అది ఏ మూల నుంచి వచ్చి ఏ రకమైన బాధలు పెడుతుందో అని మ్రాన్పడిపోయాడు. దాని గురించి పూర్తిగా తెలియని వెంకటేష్

మాత్రం తాతయ్యతో రకరకాల కబుర్లు చెబుతూ నడుస్తున్నాడు.
అంతలో ధబేలుమని చప్పుడు రావడంతో తాతయ్య పై ప్రాణాలు పైనే పోయాయి.

" ఓహ్! ఎన్నాళ్ళకి కొత్తాళ్ళు మనుషులూ... ఇక మీ పని పడతా.. మీ అంతు చూస్తా... అంటూ ఆనందంతో చిందులేయసాగింది ఆ రాక్షసి.
తాతయ్యకి ఆ సమయంలో ఏమి చేయాలో, మనవడిని దాని నుండి ఎలా కాపాడుకోవాలో అర్థం కాలేదు.

అంతలో అది వెంకట్‌ని రెండు చేతులతో పట్టుకుని గాల్లో ఎగురుతున్నట్టుగా పెద్ద పెద్ద అంగలేసుకుంటూ దూరంగా తీసుకుపోయింది.
తాతయ్య గుండెలవిసేలా శోకిస్తూ పిచ్చిగా చుట్టుపక్కల అంతా కలయతిరిగి ఏం చేయలేక ఒక చెట్టు వెనకల్లో రోదిస్తూ కూలబడిపోయాడు.
కాసేపటి తర్వాత "తాతయ్యా" అంటూ వెంకట్ వచ్చాడు.
వాడిని చూసిన తాతయ్య ఆనందం అంతా ఇంతా కాదు.
వాడిని గట్టిగా ఆలింగనం చేసుకుని ముద్దులు పెడుతూ...
"ఏరా నాయనా, దాన్నుంచి నువ్వు ఎలా బ్రతికి బట్టకట్టావు" అన్నాడు.
ఆ ప్రశ్నకి వెంకట్ నవ్వుతూ "తాతయ్యా! నువ్వే కారణం.
ఆపద సమయాల్లో ధైర్యాన్ని విడనాడకని నువ్వే చెప్పావు కదా!
నువ్వు చెప్పిన చక్కటి కథలు దానికి చెప్పి మెప్పించాను.
అంతే కాదు. కొన్ని పొడుపు కథలూ, చిటికెలు చెప్పి, విప్పమన్నాను. అంతే. అది నా స్నేహితురాలైపోయింది. నన్ను మిఠాయిలు కొనుక్కోమని కానుకలు కూడా ఇచ్చింది" అని తన జేబులు చూపించాడు. తాతయ్య మనవడిని సంభ్రమంగా చూస్తూ "సమయస్ఫూర్తితో భలేగా బయటపడ్డావురా భడవా" అంటూ ముందుకు సాగాడు

Add a comment...

Also post on Facebook Posting as **Subbarayudu Prathapa Venkata** ▾ Comment

**Subbarayudu Prathapa Venkata** · Top Commenter · Bhavan's Sri Ramakrishna Vidyalaya

ఎ ఆర్ సుధాకర్ గారి దస్తూరీలో, మాధవ్ గారి బొమ్మతో కథ చదవముచ్చటగా వుంది. కృతజ్ఞతలు!

Reply · Like · Unfollow Post · 17 minutes ago

**Devaguptam S Chakravarthi** · Following · Top Commenter · Development Officer at Life Insurance Corporation of India · 149 followers

AR Sudhakar jee ....congrats..

Reply · Like · 1 · Unfollow Post · 5 hours ago

**Ramakrishna Pydimarri** · Top Commenter · Key Account Manager, Corporate Sales at Terminix sis India pvt ltd.

nice one

Reply · Like · Unfollow Post · 34 minutes ago

> **Subbarayudu Prathapa Venkata** · Top Commenter · Bhavan's Sri Ramakrishna Vidyalaya
>
> ధన్యవాదాలండీ!
>
> Reply · Like · 20 minutes ago

**Srirama Prasad** · Top Commenter · S V Agricultural College, Tirupati.

chaala Bagundi AR Sudhakar garu..

Reply · Like · 1 · Unfollow Post · 56 minutes ago

**Hymavathy Aduri** · Top Commenter · Retied School principle at Worked as a school assestant , Ma. bed

good.

Reply · Like · 1 · Unfollow Post · about an hour ago

> **Subbarayudu Prathapa Venkata** · Top Commenter · Bhavan's Sri Ramakrishna Vidyalaya
>
> ధన్యవాదాలండీ!
>
> Reply · Like · 20 minutes ago

**AR Sudhakar** · Follow · Badruka College of Commerce, Hyderabad · 140 followers

Thank u Srirama Prasad garu., Chakravarthi garu and Hymavathy garu...!

Reply · Like · Unfollow Post · 39 minutes ago

Facebook social plugin

## మరిన్ని కథలు

- **కల కానిదీ...** - సుంకర వి హనుమంతరావు..
- **చివరి కేసు** - చిత్రవెంకటేష్




Serials
Stories
Columns
Cinema
Cartoons
Submit Article
Contact
Advertise
Old Issues

©All rights reserved to gotelugu